ప్రజాశక్తి

శనివారం 20 మే 2023 8 పేజీలు




గుంటూరు పల్నాడు

పీడిత జన నేత సుందరయ్యకు ఘన నివాళి

వర్ధంతి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సభలు

వార్తలు లోపలి పేజీల్లో



చిలకలూరిపేట సభలో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు



ఉండవల్లిలో స్థూపం వద్ద పాశం రామారావు తదితరుల నివాళులు

నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదన?

రాజధానిలో 51 వేల ఇళ్ల నిర్మాణం! - 26న పట్టాల పంపిణీకి సన్నాహాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో పేదలకు ఇస్తున్న స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని, ఈ మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. అమరావతిలోని రాజధాని గ్రామాల్లో మొత్తం 51 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నారు. రాజధాని రైతులు రాజధాని గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం ఇప్పటికే వేగంగా అడుగులు వేస్తోంది. ఈనెల 26న సిఎం ద్వారా ఇళ్ల పట్టాల పంపిణీకి కూడా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. పట్టాల భూమికి ముందస్తుగా మౌలిక సదుపాయాలతో లే అవుట్‌ల ఏర్పాటుకు రూ.50 కోట్లు కేటాయించారు. పట్టాల పంపిణీ పూర్తయిన వెంటనే ఇళ్ల నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయాలని యోచిస్తున్నారు. ఈ మేరకు కేంద్రం నుంచి నిధులు మంజూరుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ఇప్పటికే 51,392 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యోచిస్తున్న ప్రభుత్వం 47 వేల మందికి ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు కేటాయించి నిర్మించేలా చర్యలు చేపట్టాలని, మరో నాలుగు వేలమంది పేదలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రతిపాదనలు ▶ 2లో

రూ.2 వేల నోటు ఉపసంహారణ

- మార్పిడికి సెప్టెంబరు 30 వరకు తుది గడువు
- బడాబాబుల వద్ద ఉన్న నల్లధనం బయటకువచ్చేనా?



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

దేశంలో రూ.2 వేల నోటును చలామణిలో ఉంచరాదని ఆర్‌బిఐ శుక్రవారం తీసుకున్న నిర్ణయంపై ఉమ్మడి జిల్లా ప్రజల్లో కలకలం బయలుదేరింది. ప్రజల వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఈనెల 23 నుంచి సెప్టెంబరు 30లోగా బ్యాంకుల్లో సమర్పించి ఇతర కరెన్సీని తీసుకోవచ్చునని ఆర్‌బిఐ ప్రకటించింది. ఈ నోట్లు పేద, మధ్యతరగతి ప్రజల వద్ద ఎక్కువగా ఉండే అవకాశం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. అధిక సంఖ్యలో రూ.2 వేల నోట్లు కలిగి ఉన్న వారిలో ఎగువ మధ్య తరగతి, అత్యంత ధనికులు ఎక్కువగా ఉంటారని అంచనా వేస్తున్నారు.

2016 నవంబరు 8న నోట్ల రద్దు వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎగువ మధ్య తరగతి, కోటీశ్వర్లు సునాయసనంగా పాత నోట్లను ఇచ్చి కొత్త నోట్లు పొందగలిగారు. పేద వారు మాత్రమే బ్యాంకుల ఎదుట క్యూలైన్లలో నిలబడి కష్టాలు పడ్డారు. రూ.500, రూ,1000 నోట్ల రద్దు తరువాత రూ.2 వేల నోట్లను ఆర్‌బిఐ 2016 నవంబరు 10వతేదీ నుంచి సర్క్యులేషన్‌లోకి తీసుకువచ్చింది. గతేడాదిన్నరగా వీటి సర్క్యులేషన్‌ను కూడా ఆర్‌బిఐ తగ్గించింది. అయినా బడాబాబుల వద్ద ఉన్న రూ.2వేల నోట్లు బయటకు రావడంలేదు అవసరమైనప్పుడు మాత్రమే వారు బయటకు తీస్తున్నారు. ప్రధానంగా వ్యాపారులు ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి వెళ్లే సమయంలో రూ.2వేల నోట్లను ఎక్కువగా తీసుకువెళ్తున్నారు. ప్రధానంగా బంగారం, వెండి, ఇతర ముడిసరుకులు, వ్యవసాయ, సముద్ర ఉత్పత్తుల ఎగుమతి దారులకు వాణిజ్యపరమైన వస్తువులు ఒక చోట నుంచి మరొక చోట విక్రయం, ఎగుమతి దారులకు ఈ నోట్ల ద్వారా చలామణి తేలికగా ఉంటోందని వ్యాపారులు చెబుతున్నారు. అయితే బడాబాబులు కొందరు వీటిని బ్లాక్ చేసి తమ భవిష్యత్తు అవసరాలకు ఉపయోగించుకోవాలన్న లక్ష్యంగా దాచుకున్న వారికి ఇప్పుడు ఇబ్బందులు తప్పేలా లేవు.

సామాన్యులు, మధ్య తరగతి వారి వద్ద రూ.లక్ష, రెండు లక్షల్లో ఉన్నా ఐదునుంచి 10 సార్లు బ్యాంకుల ▶ 2లో



అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న సిపిఎం

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని నిర్మాణం చేపట్టిన వారిని సిపిఎం నాయకులు, కార్యకర్తలు శుక్రవారం అడ్డుకున్నారు. 15 ఏళ్ల కిందట భూ పోరాటంలో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని వెన్నపూస వాగు కాలనీ అంగన్వాడి స్కూల్ సమీపంలో 333 సర్వే నెంబరులో దాదాపు 40 కుటుంబాలకు స్థలాలను పంపిణీ చేశారు. ఇందులో 3 సెంట్లను తాము కొనుగోలు ▶ 2లో



ఆరోగ్య కేంద్రంలో ఢిల్లీ బృందం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి గణపతి నగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఢిల్లీకి చెందిన నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్క్యాస్) బృందం శుక్రవారం సందర్శించింది. ప్రతినిధులు డాక్టర్ సంజీవరావు, డాక్టర్ స్వాతి లక్ష్మి హెల్త్ సెంటర్లోని 12 రకాల వైద్య ఆరోగ్య సౌకర్యాలను శుక్ర, శనివారాల్లో పరిశీలిస్తారు. శుక్రవారం మెడికల్ ఆఫీసర్ గది, లేబరేటరీల పరిశీలనతో ప్రారంభించారు. హెల్త్ ▶ 2లో

ప్రతి భూ సమస్యకూ పరిష్కారం

చుక్కల భూములకు పట్టాల పంపిణీలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్



పట్టాలు అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే ,జెసి

ప్రజాశక్తి - వినుకొండ

భూసమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. చుక్కల భూములకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని చెప్పారు. పట్టణంలోని బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో చుక్కల భూముల పరిష్కార హక్కు పత్రాలను లబ్ధిదార్లకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, జెసి ఎ.శ్యాంప్రసాద్‌తో కలిసి కలెక్టర్ శుక్రవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 30 వేల ఎకరాల పైచిలుకు చుక్కల భూములు ఉండగా సుమారు 19,935.52 ఎకరాలకు సంబంధించి 10057 మంది రైతులకు పట్టాలిచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. వినుకొండలో 100 పడకల ఆసుపత్రి, షాదీఖానా, మైనారిటీ కాలేజీ, రైతు బజారు ఏర్పాటుకు త్వరలో అనుమతులు రానున్నాయని తెలిపారు. సమస్య ఏదైనా స్థానికంగా పరిష్కారం కాకుంటే 1902 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. జెసి మాట్లాడుతూ 2021 సంవత్సరంలోపు తెల్ల కాగితాల మీద అగ్రిమెంటు ఉన్న నివాస స్థలాలకు పట్టణ ప్రాంతాల్లో హక్కులు కల్పిచనున్నట్లు చెప్పారు. అగ్రహార భూములకు కూడా పరిష్కారం లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి రైతులంతా అండగా నిలవాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదన?

యోచిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు కట్టుకోగలిగే వారి కోసం స్థలాలు కేటాయించి, మిగతా వాటిలో తామే ఇళ్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం సహకరించాలని కేంద్రాన్ని కోరింది. టెక్నాలజీతో ఇళ్లు కట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చినప్పుడే మంజూరు పత్రాలూ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇళ్ల స్థలాలలో మౌలిక సదుపాయలు, లేఅవుట్ల అభివృద్ధికి రూ.50 కోట్లు కేటాయించిన సిఆర్‌డిఎ లేఅవుట్ల అభివృద్ధికి ఇప్పటికే రూ.20 కోట్లు ఖర్చు చేసింది.

గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన పేదలకు ఇళ్ల స్థలాల బోరుపాలెం, పిచ్చుకలపాలెం, అనంతరం, నెక్కల్లు, కురగల్లు, నిడమర్రు, మందడం, కృష్ణాయపాలెం, నవులూరు, ఐనవోలు గ్రామాల్లో లే అవుట్‌ల నిర్మాణం వేగంగా జరుగుతోంది. రాజధాని రైతులు ఇప్పటికే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినా స్థలాలు ఇవ్వకుండా స్టే ఉత్తర్వులు రాలేదు. కోర్టు నుంచి ప్రస్తుతానికి ఇబ్బందులేమీ లేకపోవడంతో ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. ఇప్పటికే సిఆర్‌డిఎ, మున్సిపల్ పరిపాలన శాఖ ఉన్నతాధికారులు, గుంటూరు కలెక్టర్, ఇతర అధికారులు లే అవుట్‌ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్నారు. మునిసిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు రాజధాని గ్రామాలను సందర్శించి పట్టాల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న సిపిఎం


చేశామంటూ పిడతల ఏసుబాబు, పిడతల అన్నబాబు చెబుతున్నారు. ఇక్క గతనెలలో నిర్మాణాలకు ఉపక్రమించగా వివాదం వచ్చింది. పోలీసులు కలుగజేసుకుని తహశీల్దార్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దీనిపై సిపిఎం నాయకులు 'స్పందన'లోనూ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కొలతలు వేసి ప్రభుత్వ భూమా? ప్రైవేటు భూమా? అనేది నిర్ధారిస్తామని తహశీల్దార్ చెప్పారు. మరోవైపు ఈ స్థలంలో పదేళ్ల కిందట వేసిన పునాదులను తొలగించిన ఆక్రమణదారులు రెండ్రోజుల కిందట నిర్మాణాలు చేపట్టారు. ఇది తెలిసిన సిపిఎం నాయకులు ప్రశ్నించగా వారు తహశీల్దార్ అనుమతితో నిర్మిస్తున్నట్లు వాదనకు దిగారు. నాయకులు మాట్లాడుతూ అధికారులు సత్వరమే కలుగజేసుకుని దీనిపై తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆరోగ్య కేంద్రంలో ఢిల్లీ బృందం

సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష బృంద ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హెల్త్ సెంటర్ పునాది వేసినప్పటి నుండి పూర్తిగా అభివృద్ధి చెందిన విధానం, హెల్త్ సెంటర్‌లోని వైద్యసేవలు, హెల్త్ సెంటర్ చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలు, హెల్త్ సెంటర్‌ను సందర్శించిన ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారుల వివరాలను వివరించారు. హెల్త్ సెంటర్ ఆవరణలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మలేరియా, లెప్రసీ, టీబీ, జాతీయ మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను బృందం పరిశీలించింది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఈ బృందం పరిశీలిస్తున్న తొలి ఆరోగ్య కేంద్రం ఇదే కావడం గమనార్హం. కార్యక్రమంలో ఆరోగ్యం-కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయలక్ష్మి, స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ నరేంద్ర, జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాంప్రసాద్, డిస్ట్రిక్ట్ క్వాలిటీ ఆఫీసర్ డాక్టర్ వాసుదేవరాజు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎ.శ్రీమన్నారాయణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జోసెఫ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.రత్నకుమారి పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేసిన కాసు బ్రహ్మానందరెడ్డి 30వ వర్ధంతి వేడులకను నరసరావుపేటలో శనివారం నిర్వహిస్తామని మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం తన నివాసంలో విలేకర్లకు తెలిపారు.

జిజిహెచ్‌లో కేడావర్ ఆర్థోస్కోపి సర్జరీ..



శవాగారంలో నాలుగు మృతదేహాలపై పీజీ వైద్య విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్థో పెడిక్ విభాగం లో శుక్రవారం మోకాలు గాయల ఆర్థో స్కోపి సర్జరీ రాష్ట్ర స్థాయి వైద్య విద్య కార్యక్రమం జరిగింది. సి యం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాజ్యోతి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి హాజరయ్యారు. వారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా పీజీ వైద్య విద్యార్థులకు వత్తి నైపుణ్యం పెరుగుతుందన్నారు. క్లిష్టమైన శస్త్ర చికిత్స లు పీజీ లకు శిక్షణ ఇచ్చేందుకు సి యం ఈ ఎంతో ఉపయోగం అన్నారు. అనంతరం శవాగారంలో నాలుగు మత దేహాలపై మోకాలు లోపల నరాలు తెగినప్పుడు.. ఆర్థో స్కోపి ద్వారా సర్జరీ చేసే విధానం పై మెలుకువలను సీనియర్ వైద్యులు పీజీ లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వర ప్రసాద్, ఎస్ ఎస్ వి రమణ, డాక్టర్ వివి నారాయణరావు, డాక్టర్ అద్దేపల్లి శ్రీనివాస్, డాక్టర్ ఎస్ అమరనాధ్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ పాపారావు, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ చెతన్య, డాక్టర్ సతీష్ బాబు, డాక్టర్ మదుల పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా మాసపత్రికలో తెనాలి రచయిత వ్యాసం



ప్రజాశక్తి-తెనాలి

ఆస్ట్రేలియా ప్రధాన నగరం సిడ్నీ నుంచి వెలువడుతున్న 'వీది ఆరుగు' మాసపత్రికలో తెనాలికి చెందిన ప్రముఖ రచయిత, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీంజాని వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అక్కడి సంపాదకులు కాంద్రు శ్రీనివాసరావు రూపొందిస్తున్న ప్రత్యేక సంచికలో హకీంజాని ఎన్టీఆర్‌పై మూడు వ్యాసాలు రాసారు. ఎన్టీఆర్‌పై 'దైవం మానుష రూపేణా', ఎన్టీఆర్ సతీమణి బసవతారకం జీవిత విశేషాలపై 'నీ తోడు నేనై', ఎన్టీఆర్ సోదరుడు త్రివిక్రమరావు జీవిత విశేషాలపై రాసిన 'అనుజుడై లక్ష్మణుడు రఘురాముని వెంట' శీర్షికన రాసిన వ్యాసాలు ప్రచురితమైనట్లు హకీంజాని తెలిపారు. ఇతర దేశాల్లో పత్రికల్లోనూ తన వ్యాసాలు ప్రచురితం కావటం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు సాహితీవేత్తలు, రచయితలు ఆయనను అబినందించారు. టిడిపి నాయకులు ఆదినారాయణ వర్ధంతి వేడుకలు



కాల్వల సుందరీకరణకు శ్రీకారం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ప్రపంచం ఎదుర్కుంటున్న కాలుష్య సమస్యలలో నీటి కాలుష్యం ప్రధానమైనది కావడంతో వడ్డేశ్వరంలోని కెఎల్ విశ్వవిద్యాలయం గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో మొదటి సంవత్సరం బిటెక్ విద్యాబ్యాసం చేస్తున్న విద్యార్థులు సోషల్ ఇంటెన్షిఫ్ లో బాగంగా విజయవాడలో ఉన్న వివిధ కాలువల సుందరీకరణకు శ్రీకారం చుట్టారు. మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులు కాల్వల పరిరక్షణ, కాలువల నిర్వహణ మరియు ఆధునీకరణ పై , వీధి వ్యాపారులకు, కాలువ పరిసరాల ప్రజలకు తెలియజేయుట కొరకు అవగాహన కార్యక్రమాన్ని విజయవాడ మునిసిపల్ అదనపు కమిషనర్ కెవి.సత్యవతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు పది రోజులు పాటు టెక్నాలజీ పరంగా కాలువలను అభివృద్ధి చేయుట కొరకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని వారికి అన్ని విధాలా తమ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఎప్పటి నుండో కెఎల్ యు చేస్తున్న స్మార్ట్ సిటి అనే కార్యక్రమంలో బాగంగా విజయవాడలోని రైవస్ కాలువ, ఏలూరు కాలువ, బందరు కాలువలో సర్వే నిర్వహించారు. కాలువలలో స్వచ్ఛమైన కృష్ణా నది నీరు ప్రవహించాల్సి ఉండగా స్థానికులు, ప్రయాణికులు వేస్తున్న వ్యర్థాల కారణంగా నీరు పూర్తిగా కాలుష్యం బారిన పడుతున్నాయని కెఎల్ యు విద్యార్థుల సర్వేలో తేలినట్లు విద్యార్థుల యాక్టివిటీ సెంటర్ (సాక్) డైరెక్టర్ సాయి విజయ్ తెలిపారు. శుక్రవారం నాడు కాలువలలో వ్యర్థాలను పడవేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానికులకు విద్యార్థులు అవగాహన కల్పిస్తున్నారు. రానున్న కాలంలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం వారు ఫ్లాష్ మాబ్ లు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

శ్రీ దత్త హాస్పిటల్‌లో అత్యంత అరుదైన 'కిడ్నీ స్టోన్' ఆపరేషన్

ప్రజాశక్తి - నరసరావుపేట

పట్టణంలోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మరో అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. కిడ్నీలో రాళ్ల సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఒక మహిళకు పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే జరిగే అత్యంత అరుదైన ఆపరేషన్ చేశారు. హాస్పిటల్ యూరాలజీ వైద్య బందం. అలాగే ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను హాస్పిటల్ యూరాలజిస్ట్ (యూరో సర్జన్) డాక్టర్ అన్నా మణికంఠ సురేష్ వివరించారు. మాచర్లకు సమీపంలోని షేక్ ఖాసింబీ (40) అనే మహిళ ఎడమ వైపు నడుము నొప్పితో మా హాస్పిటల్‌కు వచ్చారని, ఆమెకు అన్ని పరీక్షలు నిర్వహించిన తర్వాత ఎడమ వైపు కిడ్నీలో 2.5 సెంటీమీటర్ల రాయి ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఈమెకు రక్తంలో 80 శాతం ఆక్సిజన్ లెవెల్స్ మాత్రమే, ఊపిరితిత్తుల, పెరిఫరల్ సైనోసిస్ (నీలి వర్ణం చెందుట) సమస్యలు ఉన్నాయని, ఈమెకు అధునాతన పద్ధతిలో ఆపరేషన్ నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఇలాంటి పేషెంట్ కు సహజంగా బోర్లా పడుకోబెట్టి ఆపరేషన్ నిర్వహిస్తారని, కానీ ఇలా చేయడం వల్ల ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.ఇటువంటి ఇప్పుడిప్పుడే పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఇటువంటి ఆపరేషన్ (వెల్లకిల పడుకోబెట్టి) పద్ధతి ద్వారా పేషెంట్ ను మామూలుగానే పడుకోబెట్టి పూర్తిగా ఎండోస్కోపీ పద్ధతితో కిడ్నీలో రాయిని తొలగించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు పేషెంట్ పూర్తి ఆరోగ్యంగా ఉందన్నారు. అలాగే అత్యంత క్లిష్టమైన ఈ పేషెంట్ కి ఈ ఆపరేషన్ చేయడానికి తమ వైద్య బృందానికి సహకరించిన హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, ఇతర వైద్య బృందం డాక్టర్ ఎస్.వేణుగోపాలరావు, డాక్టర్ పి.మహేశ్వరరావు డాక్టర్ సుబ్బారావుకు బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ కృష్ణకాంత్, పక్కన వైద్య బృదం

రూ.2 వేల నోటు ఉపసంహారణ

(మొదటి పేజీ తరువాయి)

చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడనున్నాయి. ప్రజల వద్ద రెండు వేల నోట్లు వుంటే తప్పనిసరిగా బ్యాంకులు మాత్రమే వెళ్లాల్సి వుంటుంది తప్ప ఒకరినుంచి మరొకొరికి చలామణి అయ్యే అవకాశాలు ఉండవని చెబుతున్నారు. జిల్లాలో కొంతమంది బడా వ్యాపారులు, రాజకీయ ప్రముఖులు, కాంట్రాక్టర్లు వద్ద రూ.2వేల నోట్లు పెద్ద సంఖ్యలో ఉంటాయని బ్యాంకర్లు భావిస్తున్నారు. వాటిని రోజు 10 నోట్ల చొప్పునమార్పిడి చేస్తారా? లేక 2016లో మాదిరిగా ఇతర మార్గాలను ఎంచుకుంటారా అనేది అంశంచర్చనీయాంశంగా మారింది.

నల్లధనం బయటకు తేలేకపోయారు

పాశం రామారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి.



దేశంలో నల్లధనం బయటకు తెచ్చి పేదలకు ఒక్కొక్కరికి ఖాతాలో రూ.15 లక్షలు ఇస్తామని నరేంద్ర మోడీ చెప్పారని ఇప్పటివరకు పేదలకు ఒక్క రూపాయికూడా జమచేయలేదు. 2016లో పెద్ద నోట్లరద్దు వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు కష్టాలు, బడాబాబులకు నల్లధనంను తెల్లధనంగా మార్చుకునేందుకు అవకాశం కలిగింది. 2016 నుంచి ఇప్పటి వరకు ఎంత నల్లధనం బయటకు తీశారు.పేదలకు ఎంత జమచేశారో చెప్పాలి. రూ.2 వేల నోట్ల రద్దు వల్ల బడాబాబులకు ఉపయోగం.

తుగ్లక్ చర్య

గుంటూరు విజయకుమార్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి.



నోట్ల రద్దు వల్ల సామాన్యులకు ఇబ్బందులు, బడాబాబులకు ప్రయోజనం కలుగుతుంది.నోట్ల ముద్రణకు అయ్యే ఖర్చును ప్రజలపైనే భారం మోపుతారు. రూ.500, వెయ్యి ఎందుకు రద్దుచేశారో.. రూ.2వేలు ఎందుకు ప్రవేశపెట్టారో..మళ్లీ ఎందుకు రద్దు చేస్తున్నారో తెలియడంలేదు. ఇది ఒక తుగ్లక్ చర్య. 2016 నుంచి ఇప్పటి వరకు వెలికితీసిన నల్ల ధనం ఎంత పేదలకు ఒరిగిన ప్రయోజనం ఎంతో కేంద్రప్రభుత్వం చెప్పాలి.

ప్రయోజనం శూన్యం

ఆతుకూరి ఆంజనేయులు, గుంటూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు



రూ.2వేల నోట్లు రద్దు వల్ల ప్రయోజనం శూన్యమని ప్రభుత్వానికి వచ్చే అదనపు ప్రయోజనం ఏమిటన్నదీ తెలియడం లేదు. చిన్నవ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు తమ వద్ద ఓట్లను మార్చుకునేందుకు బ్యాంకుల వద్దకు వెళ్లాల్సి వస్తుందే తప్ప 2016లో జరిగిన నోట్ల రద్దు వల్ల వచ్చిన ప్రయోజనం ఎంతో ఇప్పుడే అంతే వస్తుంది. రూ.2 వేల నోట్లు ఎందుకు ప్రవేశపెట్టారో...ఇప్పుడు ఎందుకు రద్దు చేస్తున్నారో తెలియడం లేదు. 2016లో నోట్ల రద్దు వల్ల ఏమైనా బ్లాక్ మనీ బయటకు వచ్చిందా?.

కార్పొరేట్ శక్తులకు మేలు

మస్తాన్‌వలి, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్.



రూ.2 వేల నోట్లు రద్దు వల్ల బిజెపికి మద్దతిస్తున్న కార్పొరేట్ శక్తులకు మేలు జరుగుతుంది. బిజెపి మినహా ఇతర రాజకీయ పార్టీలను ఆర్థికంగా దెబ్బతీయడం కోసం మోడి తరచూ ఇలాంటి ఎత్తుగడలు వేస్తుంటారు. ఇప్పుడు కూడా అంబాని,ఆదాని వంటి బడా కార్పొరేట్ సంస్థల వద్ద ఉన్న నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకునేందుకు రూ.2 వేలనోట్ల రద్దు ఉపయోగపడుతుంది. మధ్యతరగతి ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిందే.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెళ్లి రోజు జరుపుకునేందుకు షాపింగ్ ముగించుకొని వస్తుండగా ఘటన

ప్రజాశక్తి- మేడికొండూరు

పెళ్లిరోజు ఘనంగా జరుపుకునేందుకు ఆ కుటుంబం సన్నద్ధమైంది.కుటుంబముతో బట్టల షాపింగ్ చేసేందుకు గుంటూరు వెళ్లారు. వెళ్లిన పని ముగించుకుని తిరుగు ప్రయాణమై స్వగ్రామానికి వెళుతుండగా, లారీ ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని పేరేచర్ల నరసరావుపేట రోడ్డు బైపాస్ లో గురువారం రాత్రి జరిగింది. ఫిరంగిపురం గ్రామానికి చెందిన పోలంకి బాల శౌరి జోసఫ్ కుమార్ గుంటూరులో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో రికవరీ ఏజెంట్ గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఫిరంగిపురం నుండి ద్విచక్ర వాహనం మీద గుంటూరు వచ్చి పని ముగించుకుని తిరిగి వెళుతుంటాడు. గురువారం తమ పెళ్ళి రోజు ఐదో వార్షికోత్సవం కావడంతో తన భార్య బాల రోజా ను ద్విచక్ర వాహనంపై గుంటూరు బట్టల షాపింగ్ కు వెళ్లారు. షాపింగ్ ముగిసిన తర్వాత తన భార్యను ఫింగిపురం బస్సు ఎక్కించాడు. తన పని ముగించుకుని రాత్రి ఫిరం గిపురానికి ద్విచక్ర వాహనం మీద బయలు దేరాడు.



ప్రమాదానికి గురైన వాహనం, దుర్మరణం చెందిన బాలశౌరి జోసఫ్ కుమార్

మార్గమధ్యంలో పేరేచర్ల నరసరావుపేట రోడ్డులోని దర్గా బైపాస్ లో లారీ ,ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే బాలశౌరి జోసఫ్ కుమార్ దుర్మ రణం చెందాడు. ముఖము గుర్తుపట్టే విలువ లేకుండా చిద్రమయింది. ప్రమాద సంఘటన విషయం తెలుసుకున్న మేడికొండూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పోస్మార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిక తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మతుడు బాల శౌరి జోసఫ్ కుమార్ కు ఏడు నెలల బాబు ఉన్నాడు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన సత్తెనపల్లి పట్టణం హెూలీ ఫ్యామిలీ స్కూల్ సమీపంలో గురువారం అర్ధరాత్రి తెల్లవారితే శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కోటప్పకొండ నుండి మట్టిలోడుతో సత్తెనపల్లికి వస్తున్న టిప్పర్ పట్టణంలోని హెూలీ ఫ్యామిలీ స్కూల్ సమీపంలో అజాగ్రత్తగా ,నిర్లక్ష్యంగా కుడివైపుకు రోడ్డు క్రాసై మలుపు తిరుగు తుండగా రాజస్థాన్ కు చెందిన RJ09GF 7919 నెంబర్ గల లారీ గుంటూరు నుండి హైదరాబాద్ వైపు హైబ్రిడ్ జొన్నల లోడుతో వస్తుండగా రోడ్డు క్రాస్ అవుతున్న టిప్పర్ ను తప్పించబోయి వెనుక భాగం ఢీ కొట్టి కుడివైపునున్న టీబీ శానిటోరియం (కన్యల హాస్పటల్)ప్రహరీ గోడ లోకి దూసుకు పోయింది. ఈ క్రమంలో టీబీ శానిటోరియం మెయిన్ గేటు,ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ధ్వంసం అయ్యాయి. ప్రమాదానికి గురైన లారీ ముందు భాగం నుజునజ్జయింది. ఈ ప్రమాదంలో లారీలో ప్రయాణిస్తున్న రెండవ డ్రైవర్ బామ్మి రాకేష్ (27) కు తీవ్ర గాయా



లయ్యాయి. అతనిని వెంటనే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు చికిత్స అనంతరం శుక్రవారం సత్తెనపల్లికి తిరిగి వచ్చాడు. కానీ తిరిగి వచ్చిన కొద్దిసేపటికి అకస్మాత్తుగా స్పహ కోల్పోవడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తర లించారు అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొదటి డ్రైవర్ బట్టి కష్ణపాల్ సింగ్ ఫిర్యాదు మేరకు సత్తెనపల్లి పట్టణ సీఐ యు.శోభన్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన AP07TF 2737 నంబరు గల టిప్పర్ను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

సర్వసభ్య సమావేశం రసాబాస

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

సర్వసభ్య సమావేశం శుక్రవారం ప్రత్తిపాడు మండల పరిషత్ లో ఎంపీపీ దాసరి అన్నమ్మ అధ్యక్షతన జరిగింది ముందుగా 11 గంటలకు జరగవలసిన ఈ సమావేశం ఎంపీటీసీలు డుమ్మా కొట్టడంతో కోరం లేకపోవడంతో అధికారులు తల పట్టుకోవాల్సిన పని అయింది వెంటనే ఫోన్లు చేసి సమావేశానికి రావాలని కోరగా సమావేశం కోరం కి సరిపోను రావడంతో 12 గంటలకు సమావేశం ప్రారంభమైంది ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయ అధికారి మాట్లాడుతు రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది తక్కువగా ఉనరు తద్వార అర్ బి కే లు తెరవలేకపోతున్నామని, రైతు భరోసా కేంద్రానికి కేటాయించిన వాలంటీర్ కూడ అందుబాటులో ఉండటం లేదని అన్నారు.

వెంటనే తిక్కిరెడ్డిపాలెం సర్పంచ్ మాకినేని జగన్మోహన్రావు స్పందిస్తూ వాలంటీర్ 1వ తేదీన పింఛన్ ఇవ్వడానికి తప్ప ఎందుకూ ఉప యోగం లేదని అన్నారు. ఈ వ్యాఖ్య లను జడ్పిటిసి కృష్ణారెడ్డి ఖండించారు. కోతమల్లాయపాలెం సర్పంచి లక్కారెడ్డి, వ్యవసాయ కమిటీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, ఓంప్రకాష్ రెడ్డి, ఉప సర్పంచి



వెంకటేశ్వరరెడ్డి తమ సీట్ల నుంచి వచ్చి సర్పంచ్‌తో వాగ్వాదానికి దిగారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను అందిస్తున్నారని వారిపై ఇలా మాట్లాడటం సరికాదని అన్నారు దీనిపై కొంత సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. సర్పంచి కి మాట కూడా వినకపోతే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే ఎంపీడీవో శ్రీ రమ్య కలగజేసుకొని వారికి సర్దిచెప్పారు. కరెంటు కోతలపై స్వయంగా కొండేపాడు వైసిపి కి సంబంధించిన సర్పంచ్ నర్రా రాంబాబు అధికారులు స్పందించడం లేదని తెలిపారు. ఎక్కువగా కరెంటు కోతలు ఉన్నాయని, గ్రామ ప్రజలు తనకు ఫోన్ చేస్తే తాను విద్యుత్ అధికారులకు ఫోన్ చేస్తే కనీసం స్పందించడం లేదని అన్నారు.

ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని నిలదీశారు లోడింగ్ సమస్య వల్ల ఓల్డ్ ఏజ్ తగ్గుతుందని ఈ సమస్య రెండు రోజుల్లో తీరిపోతుందని విద్యుత్ సంబంధిత అధికారి ఎల్లయ్య తెలిపారు

టైలరింగ్ షాప్ లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-తెనాలి

టైలరింగ్ షాప్ లో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక పాండురంగపేటకు చెందిన బి. రాంబాబు సుల్తానాబాద్‌లోని అమ్మవారి గుడి సమీపంలో ఓ షాపు అద్దెకు తీసుకుని రాంబాబు టైలర్స్ పేరిట టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి 11 గంటల సమయంలో యధావిధిగా షాపు మూసి ఇంటికి వెళ్ళాడు. తిరిగి శుక్రవారం ఉదయం వచ్చి షాపు తెరిచి చూడగా, షాపులో మొత్తం పొగలు అలముకుని సామాగ్రి దగ్ధమై ఉన్నాయి. నీళ్ల పోసి మంటలు, పొగలను అదుపు చేశాడు. ప్రమాదంలో షాపులోని మిషన్లు, కస్టమర్లు ఇచ్చిన కొత్త బట్టలు పూర్తిగా కాలిబూడిదయ్యాయని, అతడు వాపోయాడు. వాటిలో పెళ్లి వారికి సంబంధించిన బట్టలు కూడా ఉన్నాయని, ప్రమాదం కారణంగా సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు.

పొక్లెయినర్, లారీ సీజ్



ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రతిపాడు మండల పరిధిలోని నడింపాలెం గ్రామ పంచాయతీలో అక్రమ మట్టి తోవ్వుతున్నారని వచ్చిన సమా చారంతో ఎస్సై రవీంద్ర బాబు ,సిబ్బంది అక్రమంగా మట్టి తవ్వుతున్న ప్రొక్లై నర్, ఒక లారీని సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్మెంట్ కు పంపడం జరిగింది అని ఎస్ ఐ రవీంద్రబాబు తెలిపారు ఇది ల ఉంటె అదే గ్రామం లో మరొక చోట అక్రమ మట్టి జరుగుతున్న దాన్ని పట్టించు కోకపోవడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఇసుక త్రవ్వకాల అడ్డగింత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటీఎంసి పరిధిలోని గుండిమెడ గ్రామంలో ఇసుక క్వారీ త్రవ్వకాలను రెండవ రోజు శుక్రవారం జనసేన పార్టీ నాయకులు అడ్డుకున్నారు. జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో క్వారీ వెళ్లే ఇసుక ర్యాంపు వద్ద జనసేన శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువారం తాడేపల్లి పోలీస్ అధికారులకు గడువు అయిపోయిన ఇసుక క్వారీ తవ్వకాలను ఆపివేయాలంటూ వినతి పత్రం యిచ్చినా ఫలితం లేదన్నారు.

పర్యావరణ పరిరక్షణలో

న్యాయవాదులు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

పర్యావరణం విధ్వంసమై విపరీత పరిణామాలకు దారి తీస్తున్న నేపథ్యంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అభ్యుతయ రచయిత, ప్రకృతి కవి, తాత్వికులు జయరాజు అన్నారు. ప్రకృతి పరిరక్షణలో న్యాయవాదులు, న్యాయూర్తులు కీలక భూమిక పోషించాలని కోరారు. ప్రకృతి పర్యావరణం అంశంపై గుంటూరు బార్ అసోసియేషన్ సౌజన్యంతో అసోసియేషన్ అవరణలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు), ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జయరాజ్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల అనేక జీవులు అంతరించిపోతున్నాయని, అనేక పక్షులు, సుదూర ప్రాంతాలకు వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఎండలు విపరీతంగా పెరిగాయని, కాలుష్యం పెరిగి భూమి విషతుల్యమైందని అన్నారు. పరిస్థితులు విషమించకముందే



సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జయరాజ్, న్యాయవాదులు

సమాజం మేల్కొనాలని, పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రజలు, ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఎత్తయని మేడలు, అందమైన కారులు ఇవ్వలేకున్నా కనీసం భవిష్యత్ తరాలు బతికే అవకాశం ఇవ్వాలనే సందేశంతో పలు గేయాలు ఆలపించారు. తొలుత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జయరాజు, తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐలు రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపర శ్రీనివాసరావు, ఐఎల్ జిల్లా అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ, జాషువా కల్చరల్ సెంటర్ కార్యదర్శి పి.వి.రమణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి వంశీకృష్ణ, న్యాయవాదులు శేషగిరి, వెంకటరావు, శాంతకుమార్, చుక్కపల్లి రమేష్, బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రభుత్వ భూములలో అభ్యంతరము కానీ ఆక్రమిత ఆవాస స్థలముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకొండి అని ప్రత్తిపాడు తహసిల్దార్ లీలా సంజీవ్ కుమారి అన్నారు. బి.ఎస్.ఓ 21,26 కి అనుగుణంగా 15. 10.2019 లేదా అంతకు పూర్వం ఎటువంటి అభ్యంతరము లేని, అనధికారంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని జీవించుచున్న వ్యక్తులకు భూమిని కేటాయించే/క్రబద్ధీకరించే పథకాన్ని ప్రవేశపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.225 ను తేది:23.08.2021 ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులకు కొన్ని సవరణలు చేయుచూ ప్రభుత్వ భూముల ఆక్రమణను క్రబద్ధీకరించుకొనుటకు జీవో ఎంఎస్ నెంబరు 60 ది. 16.02.2023 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అభ్యంతరం లేని, అనధికారికంగా ఆక్రమించుకొని నివాసం ఉంటున్న ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించుకొనదలిచినవారు వారి ఆధీనంలో ఉన్న భూములకు ప్రభుత్వం వారు నిర్ణయించిన రుసుమును చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు.

సిపిఎం అభిమాని వజ్రాల సుబ్బారెడ్డి మృతి

ప్రజాశక్తి - వినుకొండ


నివాళులర్పిస్తున్న నాయకులు

మండలంలోని విఠంరాజు పల్లికి చెందిన సిపిఎం అభిమాని వజ్రాల సుబ్బారెడ్డి (65) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించారు. భౌతికకాయాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంత్‌రెడ్డి, నాయకులు బి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్.వెంకరెడ్డి, పి.వెంకటేశ్వర్లు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాల నిర్మాణానికి సుబ్బారెడ్డి అందించిన తోడ్పాటు మరువలేనిదన్నారు. దేవాదాయ పరిధిలో ఉన్న నాలుగెకరాల భూమిని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నించగా దాన్ని పరిరక్షించి అభివృద్ధికి సహకరించారని గుర్తు చేశారు. ఆయన కృషితోనే గ్రామానికి పోస్టాపీసు వచ్చిందన్నారు. వృద్ధాశ్రమ ఏర్పాటుకూ ప్రయత్నించారన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దళిత ద్రోహి చంద్రబాబు : మంత్రి అంబటి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్, రూరల్

చంద్రబాబు దళిత ద్రోహి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. పదిమంది చంద్రబాబులు, వెయ్యి మంది పవన్ కల్యాణ్‌లు వచ్చి అడ్డుపడినా రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. న్యాయస్థానాలు ప్రజలకు అనుకూలమైన తీర్పులు ఇవ్వటాన్ని చంద్రబాబు జీర్ణించుకోలేక పోతున్నారని, పేదలకు రాజధానిలో స్థలాలు ఇస్తుంటే తట్టుకోలే ఆ స్థలాలను శ్మశానాలంటూ అవమానకరంగా మట్లాడ్డం విచారకరమని అన్నారు. మూడు రాజధానుల అంశానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పవన్ కల్యాణ్ కూలి నంబర్ వన్ అని, చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే వారాహి వాహనం బయటకు వస్తుందని ఎద్దేవ చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని కంటెపూడికి చెందిన వికలాంగురాలు నేలటూరి నాగలక్ష్మికి ట్రై సైకిల్‌ను మంత్రి అందించారు. ఈమెకు రూ.లక్ష నగదు, ట్రైసైకిల్ ఇస్తానని గతనెల 27న హామీనిచ్చిన చంద్రబాబు ఇప్పటికీ ఇవ్వలేదని, టిడిపి కార్యాలయానికి వస్తేనే ట్రై సైకిల్ ఇస్తామంటూ ఆ పార్టీ నాయకులు ఒత్తిడి చేయడం బాధాకరమని అన్నారు.

రూ.25 లక్షలతో రక్త నమూనాల పరీక్ష యంత్రం


స్థానిక ఏరియా వైద్యశాలలో రక్త నమూనాలు యంత్ర పరికరాన్ని మంత్రి రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. రూ.25 లక్షలతో ఫుల్లీ ఆటోమెటిక్ క్లినిక్ బయో కెమిస్ట్రీ ఎనలైజర్ పరికరాలన్ని సమకూర్చినట్లు చెప్పారు. గంటలో 60 నమూనాలను 640 రకాలుగా పరీక్ష చేస్తుందని తెలిపారు. అనంతరం ఫిజియథెరపీ కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు ఎన్.రాజనారాయణ, వైద్యులు పాల్గొన్నారు.

దళిత వికలాంగురాలికి సాయాన్ని అడ్డుకున్న అంబటి : జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

లంచం ఇవ్వనందుకు పరిహారం చెక్కును వెనక్కు పంపిన మానవత్వం లేని వ్యక్తి అంబటి రాంబాబు అని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. శవాల మీద పేలాలు ఏరుకుని అంబటికి చంద్రబాబను విమర్శించే హక్కు లేదన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సత్తెనపల్లి మండలం కంటెపూడి ఎస్సీ కాలనీని ఇటీవల సందర్శించిన చంద్రబాబు అక్కడ వికలాంగురాలైన వెల్లటూరి నాగలక్ష్మి సాయం అందలేదని చెప్పగా చంద్రబాబు రూ.లక్ష సాయం, ట్రై సైకిల్ ఇస్తామని చెప్పారని, అయితే మరుసటి రోజు వైసిపి నాయకులు వెళ్లి ఆమెపై ఒత్తిడి చేశారని, పథకాలు కట్ చేస్తామని బెదిరించి సాయాన్ని అడ్డుకున్నారని అన్నారు.


సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు


నరసరావుపేటలో నివాళులర్పిస్తున్న విజయ్‌కుమార్

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా విలేకర్లు

కార్మికులు, కర్షకులు, కష్టజీవులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు అన్నారు. నిరాడంబరత, ఎంతటి వారినైన ప్రశ్నించే ధైర్యం, నిజాయితీకి సుందరయ్య నిలువెత్తు నిదర్శనమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య 38వ వర్థంతి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా సభలు నిర్వహించి నివాళులర్పించారు. పలుచోట్ల సిపిఎం జెండాలను ఆవిష్కరించారు.

చిలకలూరిపేట పట్టణంలోని 12వ వార్డులో బహిరంగ సభ శుక్రవారం నిర్వహించారు. తొలుత వార్డులోని నాలుగు వీధుల్లోనూ ఎర్ర జెండాలతో ర్యాలీ చేశారు. ర్యాలీ ముందు భాగన కర్రసాము ప్రదర్శన, ప్రజానాట్య మండలి విప్లవ గేయాలు ఉత్సాహంగా సాగాయి. అనంతరం నిర్వహించిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేరళలో ఉపాధి హామీ చట్టం కింద 200 పని దినాలు, రోజుకు రూ.600 కూలి ఇస్తున్నారని చెప్పారు. ఎర్రజెండా ప్రభుత్వం అక్కడ ఉండడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. సుందరయ్య 16 ఏళ్లకే ఉద్యమంలో జైలుకెళ్లారని, ప్రజానేతగా చట్టసభల్లో జనం సమస్యలను నిత్యం వినిపించి పరిష్కారానికి పాటుపడ్డారని చెప్పారు. ఐఎల్‌టిడిలో కార్మికుల హక్కుల కోసం పోరాడిన అనేక మంది ఈ ప్రాంతంలో ఉన్నారని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని, లైంగిక వేధింపులపై రెజ్లర్లు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని, వారికి పూర్తి మద్దతుగా నిలపడిన పార్టీ సీపిఎం అని అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు చేస్తామని చెప్పారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి సుందరయ్య నాయకత్వం వహించారని వివరించారు. రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందని, విభజన హామీలను విస్మరించిందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ద్వారా దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతోందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతోందని, ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.లూథర్, టి.కోటేశ్వరరావు, కె.రోశయ్య, ఎస్.బాబు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా 500 మందికి భోజనం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా స్థానిక పెదనందిపాడు సెంటర్లో రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో జెండాను రిక్షా సంఘం అధ్యక్షులు డి.ఆదాం ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గతంలో రిక్షా కార్మికులకు ఏడాదికి రెండు జతల దుస్తులు ఇచ్చేవారని, ఇప్పుడు ఇవ్వడం లేదని, సంక్షేమ పథకాలనూ సరిగా అమలు చేయడం లేదని అన్నారు. రిక్షా కార్మికులకు వడ్డీలేని రుణాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో వి.రవీంద్ర, నాగేశ్వరరావు, సాంబశివరావు, పి.శ్రీను, ఎం.విల్సన్, ఎస్.బాబు, బి.కోటనాయక్ పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన **నరసరావుపేట** పట్టణంలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సభకు సీనియర్ నాయకులు ఎవికె దుర్గారావు అధ్యక్షత వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విప్లవ భావాలు పుణికిపుచ్చుకున్న సుందరయ్య దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పాటుపడ్డారని చెప్పారు. ప్రజా సమస్యలపై చట్టసభల్లో ఆయన మాట్లాడే తీరు అందర్నీ ఆకర్షించేదని, అనేక సమస్యలను ఆధ్యయనం చేసిన సుందరయ్య వాటికి పరిష్కారాలనూ చూపారని అన్నారు. పులిచింతల, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి ముందు చూపుతో ఆలోచించి అప్పట్లోనే స్థల పరిశీలన చేసి ఆయా ప్రాజెక్ట్‌ల ఆవశ్యకత గురించి చట్ట సభల్లో మాట్లాడారన్నారు. ఎంపీగా ఉన్న సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కారును కాదని సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన నిరాడంబరుడని కొనియాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి మాట్లాడుతూ సుందరయ్య మరణం అనంతరం రెండేళ్లపాటు ఆయన భార్య లీలమ్మతో కలిసి ఉన్నానని, సుందరయ్య జీవిత చరిత్ర మొత్తం తెలుసుకున్నానని చెప్పారు. లీలమ్మతో తనకు ఏర్పడ్డ అనుబంధాన్ని వివరించారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు జి.మల్లీశ్వరి, ఎస్.దుర్గాభాయ్, షేక్ ఫాతిమా, సిలార్ మసూద్, ఎం.ఆంజనేయులు, సుభాష్ చంద్రబోస్, హుస్సేన్, రబ్బానీ, జె.శ్రీనివాసనాయక్, పి.శ్రీను, మస్తాన్‌వలి పాల్గొన్నారు. **యడ్లపాడు** మండలంలోని లింగారావుపాలెం, యడ్లపాడులో నివాళులర్పించారు. లింగారావుపాలెం సెంటర్‌లోని సుందరయ్య విగ్రహానికి సిపిఎం సీనియర్ నాయకులు జి.హరిబాబు పూలమాలలేశారు. మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు, గురుస్వామి, ఎన్.రంగారావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేశారు. అనంతరం నిర్వహించిన సభకు వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య అధ్యక్షత వహించారు. **అమరావతి**లోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. ఎస్.రాజ్‌కుమార్, నాగులమీరా, కరీం, టి.సుబ్బారావు, సతీష్ పాల్గొన్నారు. **వినుకొండ**లోని సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి తిరుమల లక్ష్మి పూలమాలలేశారు. కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. సుందరయ్య నగర్‌లో జెండాను రామకృష్ణ ఆవిష్కరించారు. ఎస్‌కె నాసరబీ, సీతారామయ్య, నవీన్, ముని వెంకటేశ్వర్లు, సురేష్‌రాజా పాల్గొన్నారు. **పిడుగురాళ్ల** పట్టణం సుందరయ్య కాలనీలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా కాలనీలో శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాస రావు జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పేదల పాలిటి పెన్నిధి కామ్రేడ్ సుందరయ్య గారు తన ఇంటి నుంచి సామాజిక ఉద్యమాన్ని ప్రారంభించారని, తన యవ్వదాస్తిని పేదలకు పంచడమే కాకుండా కడదాక తన జీవితాంతం పేద ప్రజల సమస్యల పైన నిరంతరం పని చేశారని ఆయన ఆరోజు ఉన్న భూస్వామ్య వ్యవస్థ కూల్చడం కోసం అనేక భూ పోరాటాలు వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి దాని ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు కూలిపోరాటాలు నిర్వహించారని ,తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని ,ఆయన ప్రతిపక్ష పాలక పార్టీలు సైతం ప్రజా సమస్యలను ఏమీ మాట్లాడతారని ఎదురు చూసేవారని ఆయన గుర్తు చేశారు గుర్తు . సిపిఎం నాయకులు కామ్రేడ్ ఎస్ వెంకటకష్ణ పూలమాల వేశారు. సభాధ్యక్షులుగా కోటా సాయికుమార్ వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిప్రేమ ,చందు మరియు కాలనీవాసులు మరియమ్మ, కరుణ, భూలక్ష్మి మస్తానమ్మ, అస్సాం, అమీర్ తదితరులు పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం (పిఎస్‌వికె) ఆధ్వర్యంలో **సత్తెనపల్లి** పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రం వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పట్టణానికి చెందిన దేవభక్తుని శ్రీహాసిని పుట్టినరోజు సందర్భంగా తాతయ్య, అమ్మమ్మ ఇంజం లింగయ్య, అరుణా సమకూర్చిన మజ్జిగను పంపిణీ చేశారు. కేంద్రం నిర్వాహకులు పి.మహేష్, పి.సూర్యప్రకాశరావు, ఆర్.పురుషోత్తం, కె.శివదుర్గారావు, కె.నాగేశ్వరరావు, ఎ.వెంకట్ నారాయణ, శ్రీహాసిని, కె.జగన్, జి.రజని పాల్గొన్నారు. **సత్తెనపల్లి రూరల్** మండలంలోని ఫణిదంలో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్‌సా పూలమాలవేసి నివాళు లర్పించారు. నాయకులు వి.తులసీరామ్ మాట్లాడారు. ఆర్.పూర్ణచంద్రరావు, కె.వెంకటేశ్వర్లు, బి.ప్రసాద్, పి.కోటేశ్వరరావు, కె.శివ, షేక్ షబ్బీర్, వెంకటరావు పాల్గొన్నారు. **ముప్పాళ్ల** మండలం మాదలలోని సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు పూలమాలలు వేసే నివాళులర్పించారు, ఎం.వెంకట రెడ్డి, చింతపల్లి నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. జి.జాలయ్య, కె.నాగేశ్వరరావు, ఐ.వెంకట్‌రెడ్డి, ఐ.సత్యనారాయణరెడ్డి, జె.బాబురావు, డి.చిన్నారావు, జి.రామారావు, టి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.


లింగారావుపాలెం


సత్తెనపల్లి


పిడుగురాళ్ల


వినుకొండ


ఫణిదం


అమరావతి


మాదల

పీడిత జన నేత సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు : అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శుక్రవారం బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు అధ్యక్షతన సుందరయ్య 38వ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత పార్టీ సీనియర్ నాయకులు ఎమ్.డి అక్బర్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ 1936లో సుందరయ్య తన స్వగ్రామంలోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి, వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమించారని, దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అతివాద, మిత వాద ధోరణులను ఎదిరించి సిపియం అభివద్ధికి ఎనలేనికృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించడమే నిజమైన నివాళిఅన్నారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, జిల్లా నాయకులు ఎమ్.ఎ.చిస్టీ, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ప్రత్తిపాడు :** ప్రత్తిపాడు బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం మండల కార్యదర్శి కె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన పిఎస్ వర్ధంతి సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రసంగించారు. ముందుగా పిఎస్ చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి లక్ష్మణరావు, సిపిఐ ఏరియా కార్యదర్శి ఆదేశ్వరరావు, చక్క చెన్నయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తాడేపల్లి :** దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి పీడిత ప్రజానీకం కొరకు కడవరకు పోరాడిన అమరజీవి సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. శుక్రవారం పిఎస్ వర్ధంతి సందర్భంగా తాడేపల్లి పట్టణంలో, ఉండవల్లి సుందరయ్య చౌక్‌లో బహిరంగ సభలు నిర్వహించారు. తాడేపల్లిలో తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎలా ఉండాలో సుందరయ్యను చూసి నేర్చుకోవాలన్నారు. ప్రజాప్రతినిధిగా శాసనసభలో పార్లమెంట్‌లో ఆయన లేవనెత్తిన అంశాలను అప్పటి ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు శ్రద్ధగా ఆలకించి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబారెడ్డి డి.శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు పాల్గొన్నారు.


తాడేపల్లి సభలో మాట్లాడుతున్న వి ఉమామహేశ్వరరావు


గుంటూరు సిపిఎం కార్యాలయంలో మాట్లాడుతున్న పాశం రామారావు



చేబ్రోలులో


తాడికొండలో


కొలనుకొండలో


పెదనందిపాడులో

కొత్తూరులో జరిగిన కార్యక్రమంలో మాజీ మ్మెల్యే పుతుంబాక భారతి, సిపిఎం మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పాల్గొన్నారు. సభనంతరం ప్రముఖ మెజీషియన్ ఆదినారాయణ మ్యాజిక్ షో నిర్వహించారు. సుందరయ్య నగర్‌లో కొట్టె కరుణాకరరావు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో పానకం పంపిణీ చేశారు. సభలో రాష్ట్ర బాలోత్సవాల కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ప్రసంగించారు. ఉండవల్లిలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం భాస్కరయ్య మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఉండవల్లి అమరారెడ్డి నగర్‌లో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. కార్యక్రమంలో రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, నాయకులు ఈమని రామారావు, సిహెచ్ సుందరరావు పాల్గొన్నారు. ఉండవల్లిలో పిఎస్ సభ రాజధాని డివిజన్ కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. **ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :** ఎంటిఎంసి పరిధి కొలనుకొండ జాతీయ రహదారి వద్ద సుందరయ్య వర్ధంతి సభ సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె ధనలక్ష్మి, సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్ పిఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె ఉమామహేశ్వరరావు, గద్దె శ్రీనివాసరావు, సురేష్ సాంబయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మంగళగిరి :** పిఎస్ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలో వివిధ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ , సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ తదితరులు పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందర య్య వర్ధంతి సభ పట్నంలోని సింహాద్రి శివారెడ్డి భవనంలో మూలం చంద్ర అధ్యక్షతన జరిగింది. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య ప్రసంగించారు. **పెదనందిపాడు రూరల్ :** పెదనందిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రసంగించారు. కార్యక్రమలో రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు కుర్రా హరిబాబు, రావి శివరామ కృష్ణయ్య, ఎస్‌టియు నాయకులు గేరా మోహనరావు ప్రసంగించారు. **పెదకాకాని :** సుందరయ్య కాలనీ సిపిఎం కార్యాలయంలో పిఎస్ చిత్ర పటానికి సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, నాయకులు కె సత్యన్నారాయణ, ఎస్ నీలాంబరం, బి సాంబయ్య నివాళులర్పించారు. **దుగ్గిరాల :**దుగ్గిరాల రైలుపేటలోని స్థూపం వద్ద, చిలువూరులో పిఎస్ చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, వల్లభనేని సాంబశివరావు, యల్లేశ్వరరావు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. **ఫిరంగిపురం :** పొనుగుపాడులో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్‌కోచింగ్ సెంటర్‌లో నాయకుల ఎస్‌ఎం వలి అధ్యక్షతన నిర్వహించిన సభలో పిఎస్‌కు ఆచార్య నాగార్జునా యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ పాతూరి సీతారామాంజనేయులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **తెనాలిరూరల్ :** తెనాలి ప్రజాసంఘాల కార్యాలయంలో పిఎస్ వర్ధంతి సభను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొల్లిపర బాబుప్రసాద్, షెక్ హుసేన్‌వలి, మంగళగిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **మేడికొండూరు :** మండలంలోని పేరేచర్లలో పిఎస్ చిత్రపటానికి నాయకులు ఎస్‌ఎం భాష, మేక వెంకట్రావు, పి సుధాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. **పొన్నూరు, చేబ్రోలు :** పొన్నూరు యుటిఎఫ్ కార్యాలయంలో పిఎస్ చిత్రపటానికి నాయకులు డి లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులరించారు. చేబ్రోలు యుటిఎఫ్ కార్యాలయంలో పిఎస్, పోలిశెట్టి కోటేశ్వరరావు వర్ధంతి సభలను సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి లక్ష్మీనారాయణ ప్రసంగించారు. **కొల్లిపర :** మండలంలోని దావులూరులో పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, డి ముక్కంటి, బి రత్నం రాజు నివాళులర్పించారు. **తాడికొండ :** తాడికొండ బస్టాండ్ వద్ద పిఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి నాయకులు చింతల భాస్కరరావు, ఇమ్మడి రామారావు, బాణావత్ భద్రయ్య నివాళులర్పించారు. **తుళ్లూరు:** స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో పిఎస్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పేరం బాబురావు, జె నవీన్ ప్రకాష్ నివాళులర్పించారు. **ప్రజాశక్తి-మంగళగిరి రూరల్:** సుందరయ్య వర్ధంతి సందర్భంగా మండలంలోని కాజా, చిన్నకాకాని గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో పిఎస్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో గండికోట బాబు వరప్రసాద్, కాజ సాంబశివరావు, సిపిఎం నాయకులు బి కోటేశ్వరి, తమ్మా ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. ఆత్మకూరు గ్రామసెంటర్‌లో పిఎస్ విగ్రహానికి నాయకులు వల్లభాపురపు సాంబశివరావు, కోడూరు సుజాత నివాళులర్పించారు. జి లక్ష్మీ వద్ది సుబ్రహ్మణ్యం జెండాను ఆవిష్కరించారు.


పెదకాకానిలో


కాజలో


ఫిరంగిపురం మండలంలో


కొల్లిపరలో


మంగళగిరిలో

జననేత సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో సిపియం కార్యకర్తలు, అభిమానులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. మజ్జిగ పంపిణీ చేశారు.


జెండా ఆవిష్కరిస్తున్న నగర కార్యదర్శి నళినీకాంత్

స్థానిక ప్రగతినగర్‌లో..: మహాత్మాగాంధీ ఇన్నర్ రింగురోడ్డులోని ప్రగతి నగర్‌లో సిపియం జెండాను పార్టీ నగర కార్యదర్శి కె.నళినీకాంత్ ఎగురవేశారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. నళినీకాంత్ మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో సుందరయ్య ముఖ్యపాత్ర పోషించారన్నారు. వ్యవసాయ కార్మికులు, దళితుల సమస్యలను అధ్యయనం చేసి, వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించటానికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ప్రజాగాయకుడు పివి రమణ విప్లవ గేయాలు ఆలపించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, ఫాతిమా, రాగి.వెంకటేశ్వరరావు, ఎస్‌కె.మస్తాన్‌వలి, ఓబులేశ్వరి, కె.నాగలక్ష్మి, మరియదాసు పాల్గొన్నారు.

నగరాలులో మజ్జిగ పంపిణీ..: స్థానిక అమరావతి రోడ్డు, బాలాజీ నగర్ రెండో లైనులో గుంటుపల్లి అన్నపూర్ణమ్మ జనార్ధన్‌రావు సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని స్థానిక ప్రముఖులు గాంధీ ప్రారంభించారు. సుందరయ్య చిత్రపటానికి ఐద్వా నగర అధ్యక్షురాలు రమణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానికులు ఇందిర, అశ్రఫున్, నాగలక్ష్మి, పద్మలక్ష్మి, విజయ, యాదమ్మ, బాలల సంఘం కార్యకర్తలు నరసింహారావు, నికిత, నందిని పాల్గొన్నారు.


పాతగుంటూరులో..: స్థానిక పాతగుంటూరులో సుందరయ్య 38వ వర్ధంతి నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.అరుణ, నాయకులు కృష్ణకుమారి, స్థానిక మహిళలు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

అశోక్ నగర్‌లో..: స్థానిక అశోక్ నగర్‌లో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత వెంకట నరసయ్య ఇతర కార్యకర్తలు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కళ్యాణి, సత్యం, సాంబశివరావు, రమణమూర్తి, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.


పాతగుంటూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

సుందరయ్య నగర్‌లో.. :స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో పార్టీ నగర కమిటీ సభ్యులు షేక్.ఖాసిం షహీద్ అధ్యక్షతన సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత సీనియర్ నాయకులు ఆది నికల్సన్ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నగర కమిటీ సభ్యులు ఎల్.ఎస్.భారవి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సిపియం నాయకులు బి.ముత్యాలరావు, కె.ఆంజనేయులు, ఎస్.పద్మనాభుడు, నాయుడు పద్మ, పి.ఆదిబాబు, డి.మల్లేశ్వరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏటుకూరు రోడ్డులో.. : ఏటుకూరు రోడ్డు, చాకలిగుంట కమ్యూనిస్టు బొమ్మల సెంటర్ వద్ద సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్.సైదా, వామపక్ష నాయకులు టి.గోవింద్ ప్రసంగించారు.


అశోక్ నగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు, కార్యకర్తలు


సుందరయ్య నగర్‌లో

కలెక్టరేట్ వద్ద ధర్నా 29కి వాయిదా

- ఎండల తీవ్రత నేపథ్యంలో నిర్ణయం
- ఉపాధి హామీపై 14 మండలాల్లోని 66 గ్రామాల్లో పరిశీలన
- కూలి సరిగా దక్కడం లేదని, కొత్త నిబంధనలు వద్దని కూలీల నుండి బలంగా అభిప్రాయాలు
- వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-నరసరావుపేట


వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి

ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకోవడానికి పల్నాడు కలెక్టరేట్ వద్ద ఈనెల 22న ధర్నాను 29వ తేదీకి వాయిదా వేసినట్లు వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి ప్రకటించారు. ఎండల తీవ్రత, వడగాలుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు.

ఉపాధి హామీ రక్షణ యాత్ర పేరుతో సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి జిల్లాలోని 14 మండలాల్లో 66 గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించామని, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని చెప్పారు. వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదనే విషయాన్ని కూలీలు తమ దృష్టికి తెచ్చారన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌తో ఆధార్ అనుసంధానం లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాల వల్ల గతంలో ఉన్న అనేక జాబ్ కార్డులు రద్దయ్యాయని, ఈ దీంతో కూలీలను పనికి రానివ్వడం లేదని తెలిపారు. కొత్త విధానంలో సైట్ సూపర్‌వైజర్లుగా తమను ప్రకటించినా వారికి వేతనాలేమీ ఇవ్వడం లేదని సూపర్‌వైజర్లు ఆవేదన వెలిబుచ్చినట్లు తెలిపారు. చాలా పని ప్రదేశాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లేవని, తాగునీరు, నీడ ఏర్పాట్లు కూడా చేయలేదని, కూలీలకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని చెప్పారు. వడదెబ్బ వల్ల దాచేపల్లి, చిలకలూరిపేట మండలాల్లో ఇద్దరు కూలీలు మృతి చెందారని తెలిపారు.

ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ కోత, ఎన్‌ఎంఎంఎస్ యాప్, ఇతర నిబంధనలు కూలీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, మేట్‌ల వ్యవస్థను కొనసాగించాలని, ఏ రోజు పనికి ఆ రోజే కొలతలు తీసి కూలి ఎంత పడిందో చెప్పాలని కోరుకుంటున్నారని తెలిపారు.

పల్నాడు జిల్లాలో 7 ఎలక్షల ఎకరాల సాగు భూమి ఉండగా ఇందులో లక్షన్నర ఎకరాల వరకూ గత ఖరీఫ్‌లో సాగవ్వలేదని, జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుని అనేక చోట్ల సారవంతమైన సాగు భూముల్ని నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయేతర భూములుగా మారుస్తున్నారని చెప్పారు. దీనివల్ల మరో లక్ష ఎకరాల వరకూ వ్యవసాయం నుండి దూరం కానుందన్నారు. దీనికితోడు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగిందని వీటన్నింటి నేపథ్యంలో వ్యవసాయ కూలీలకు పని దినాలు తగ్గాయని, దీని దృష్ట్యా ఉపాధి హామీని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని కోరారు. ఏడాదిలో 200 పని దినాలు, రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే కేంద్ర ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకుందని, అందుకే ఉపాధి హామీ రక్షణ కోసం కూలీలను సమీకరించి పెద్దఎత్తును ఉద్యమిస్తామని చెప్పారు. 29న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు ఉపాధి హామీ మేట్లు, కూలీలు తమ డిమాండ్లను మహాజర్లుగా రాసి వాటితో కలెక్టరేట్‌కు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.


దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న అధికారులు

పంట నష్టంపై పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

అకాల వర్షం కారణంగా మండలంలోని అంగలూరు, ఈపూరు, ఇనిమెళ్ల గ్రామాల్లో దెబ్బతిన్న వాణిజ్య పంటలను మండల ఉద్యాన శాఖాధికారి డి.నవీన్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. సస్యరక్షణ చర్యలపై రైతులకు పలు సూచనలు చేశారు. పంట నష్టంపై రైతుల నుండి వివరాలడిగారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ సహాయకులు బి.గాయత్రి, ఎం.శేషుబాబు, పి.ఏలియా, జి.యతీంద్ర, నాగరాజు పాల్గొన్నారు.


బీపీ పరీక్షలు చేసి అవగాహన కల్పిస్తున్న వైద్యులు, సిబ్బంది

రక్తపోటుపై వైద్యశిబిరం, అవగాహన

ప్రజాశక్తి - బెల్లంకొండ

ప్రపంచ రక్తపోటు దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మండలంలోని కందిపాడు ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి బిపి పరీక్షలు చేశారు. ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ రక్తపోటును ప్రతి ఒక్కరూ తనిఖీ చేసుకుంటే జీవిత కాలాన్ని పెంచుకునే అవకాశం ఉందన్నారు. ధూమపానం, మద్యం, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం, మానసిక ఒత్తిడి రక్త పోటుకు దారితీస్తాయని వివరించారు. రక్తపోటుకు ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు పొందొచ్చని, దీంతోపాటు జీవన శైలిని మార్చుకుని ప్రతిరోజూ వ్యాయామం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతి. ఆరోగ్య కార్యకర్త అరుణ కుమారి పాల్గొన్నారు.

ఖరీఫ్‌సాగుపై రైతులతో సమావేశం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని రైతుభరోసా కేంద్రం-1లో ఖరీఫ్ సాగుకు సమాయత్తం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి సిహెచ్ సరిత మాట్లాడుతూ పంట మార్పిడి, పంట రకాల ఎంపిక, విత్తనాలు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. పచ్చిరొట్ట విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో 50 శాతం సబ్సిడీతో అందిస్తున్నామని, వీటిని పొలాల్లో వేసి భూసారం పెంచుకోవాలని సూచించారు. వివిధ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ హేమ, కార్యదర్శి శశికళ, విఆర్‌ఒ మధుసూదనరావు, వ్యవసాయ సహాయ అధికారి సుప్రియ, సెరీకల్చర్ అసిస్టెంట్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.





చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి : రజిని

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తమ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇళ్ల స్థలాలను సమాధులో పోల్చిన చంద్రబాబు తక్షణమే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక వైసిపి కార్యాలయం నుండి ఎన్‌ఆర్‌టి సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వైసిపి శ్రేణులు శుక్రవారం నిరసన ప్రదర్శన చేశాయి. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ రాష్ట్రంలోని దాదాపు 31 లక్షల మంది పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబు చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఎస్సీలు, బీసీలపైనా ఆయన గతంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదల్లో జీవితాల్లో గణనీయమైన మార్పులు తెస్తున్నాయని, ఇది ఓర్వలేని బాబు ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని, ఈసారి కూడా గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

విద్యుత్ వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్ : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట



వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో 10 వేల మేగావాట్ల మిగులు విద్యుత్ ఉందని, అయితే ఈ నాలుగేళ్లలో ఆ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు విమర్శించారు. స్థానిక తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు విద్యుత్ కోతలతో ప్రభుత్వం మరింత అల్లాడిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యుత్ సంస్థలు వాటి సామర్థ్యం మేరకు ఉత్పత్తి చేయనీయకుండా ప్రైవేటు సంస్థల వద్ద అధిక ధరకు కొనుగోలు చేస్తూ వేలకోట్ల కమీషన్లను సిఎం దోచుకున్నారని ఆరోపించారు. రూ.60 వేలకు వచ్చే ట్రాన్స్‌ఫార్మర్లను కాదని ఎంపీ అవినాష్‌రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ వద్ద రూ.1.30 లక్షలకు ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌ను కొన్నారని, రూ.18 వేల విలువచేసే స్మార్ట్ మీటర్లను రూ.30 వేలకు కొన్నారని చెప్పారు. విద్యుత్ ఛార్జీలను ఏడుసార్లు పెంచారని, రూ.57,108 కోట్ల భారం మోపారని విమర్శించారు. గత ప్రభుత్వం హయాంలో 36 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వగా ప్రస్తుత ప్రభుత్వం 8 లక్షలే ఇచ్చిందని, వ్యవసాయ మోటార్లకు గత ప్రభుత్వం 3.26 లక్షల కనెక్షన్లు ఇవ్వగా ప్రస్తుత ప్రభుత్వం 1.12 లక్షల కనెక్షన్లు మాత్రమే ఇచ్చిందని చెప్పారు. ప్రైవేటు కంపెనీల వద్ద యూనిట్ విద్యుత్‌ను రూ.16కు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఇదొక్కటేనని పుల్లారావు దుయ్యబట్టారు.

గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పరిశీలన

- సమస్యలపై వివరాల సేకరణ
- పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశం


నూజెండ్ల మండలం పచ్చనూతలలో పర్యటిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- నూజెండ్ల

మండలంలోని పుచ్చనూతల పంచాయతీ పరిధి రవ్వవరంలో శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలోని అన్ని వీధుల్లో మండల ప్రత్యేకాధికారి బోయపాటి రవిబాబు, ఎంపిడిఒ షేక్ జిలానిబాష పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పారిశుధ్య మెరుగుదలకు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్, పారిశుధ్య సమస్యలను స్థానికులు ప్రస్తావించగా పరిష్కరిస్తామని చెప్పారు.

ప్రజాశక్తి - మాచవరం

మండలంలోని మల్లవోలు మండల ప్రత్యేకాధికారి శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో అధికారులు పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీటి సమస్యలు లేకుండా బోర్లు, బావులకు మరమ్మతులు చేస్తామని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. ఎంపిడిఒ రాజగోపాల్, ఇఒపిఆర్‌డి వెంగళరావు, సూపరింటెండెంట్ ప్రసాద్, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

మండలంలోని మల్లాదిలో ఎంపిడిఒ పి.మాధురి పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని పరిష్కారించాలని సిబ్బందిని ఆదేశించారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని మైదవోలులో శుక్రవారం గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేకాధికారి, డిఎల్‌పిఒ వెంకటరెడ్డి పర్యటించారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో పరిశీలన చేపట్టారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని కలిసి మాట్లాడారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా 62 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.


చిలకలూరిపేట పట్టణంలో అధికారుల పర్యటన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నగరోదయం కార్యక్రమంలో భాగంగా 28వ వార్డు సుభాని నగర్‌లో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు శుక్రవారం పర్యటించారు. రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి పౌష్టికాహారం, మందులు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఇ సిహెచ్.శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి పాల్గొన్నారు.



వేసవి వినోదం..విద్యార్థులకు ప్రశంసపత్రాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

వేసవి వినోదం కార్యక్రమానికి హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంస పత్రాలు ఇచ్చిన యుటిఎఫ్, యస్ఎఫ్ఐ ,సిఐటియు . సిఐటియు, యస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం పది రోజులు శిక్షణ కార్యక్రమ శుక్రవారంతో ముగించడం జరిగింది. సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు డి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లలను శరీర దారుఢ్యం కోసం క్రీడలు ఉపయోగ పడతాయని అన్నారు.యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వేసవి వినోదం కు హాజరైన పిల్లలకు కోలాటం, పాటలు, క్రాఫ్ట్, మ్యాజిక్ వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. వేసవి శిక్షణలో భాగంగా పిల్లల విద్యా అభివద్ధి కోసం ట్యూషన్ పాయింట్ లు యుటిఎఫ్ ఆద్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమం లో షర్ఫు ద్దీన్, మండల కార్యదర్శి హనుమంతురావు,యుటిఎఫ్ మండల కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు గ్రంథాలయ శాఖలో తనిఖీ

ప్రజాశక్తి-ప్రత్తిపాడు



ప్రత్తిపాడు గ్రంథాలయం శాఖలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలను గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రంథాలయానికి వచ్చే విద్యార్థుల రిజిష్టర్ తనికి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, పుస్తక పఠనం ద్వారానే గొప్ప, గొప్ప మేధావులు తమ వ్యక్తిత్వా న్ని పెంచుకున్నారని, సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని సూచించారు. **పెదనందిపాడు:** శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని బత్తుల దేవానంద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 98 శాఖా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'స్పోకెన్ ఇంగ్లీషు'కు తరలివస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-తాడేపల్లి



సుందరయ్య నగర్‌లో విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణా తరగతులకు విద్యార్థులు పెద్దఎత్తున తరలివ స్తున్నారు. గురువారం 30 మందితో ప్రారంభమైన శిక్షణ శుక్ర వారం 60 మందికి చేరుకుంది. ప్రముఖ అధ్యాపకులు రత్నకమల్ ఇంగ్లీషును పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు. విజ్ఞాన కేం ద్రం బాధ్యులు కొట్టె కరుణాకరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



పౌరాణిక కళాకారుడు శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి -తెనాలిరూరల్: మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో శుక్రువారం ఎన్టీఆర్ నటించిన విశ్వరూపం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శతాబ్ది ఉత్స వాల్లో రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక, సాంఘిక నాటక కళాకారుడు పులివర్తి శ్రీనివాసరావు ను నాయకులు గుమ్మడి రమేష్, కె వెంకటరావు, ఎం దుర్గాప్రసాద్, కె సుబ్రమణ్యం, పి ప్రసాద్ బాబు, యు శ్రీనివాసరావు ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్కరించారు.

నెక్కల్లు,అనంతవరం లే అవుట్‌ల పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధానిలోని నెక్కల్లు, అనంతవరం లే అవుట్ లలో జరుగుతున్న పనులను సి ఆర్ డి ఎ కమిషనర్ వివేక్ యాదవ్ శుక్రవారం పరిశీలించారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకం అమలులో భాగంగా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన పేదలకు ప్రభుత్వం సెంటు స్థలం పంపిణీకి నిర్ణయించింది. ఇందుకు గాను లే అవుట్ లలో జంగిల్ క్లియరెన్స్, ప్లాట్ల చదును లాంటి పనులు చేపట్టింది.ఈ నేపథ్యంలో కమిషనర్ అమరావతి రాజధానిలోని నెక్కల్లు, అనంతవరం లోని లే అవుట్ లో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు.మ్యాపులను పరిశీలించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నెక్కల్లులో 100 ఎకరాలలో ఏర్పాటవుతున్న గుంటూరు - 12 లో పనులను పరిశీలించారు.ఇందులో భూమి చదును పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో పెగ్ మార్కింగ్,అంతర్గత గ్రావెల్ రహదారుల పనులను కూడా త్వరిత గతిన పూర్తయ్యేలా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందులో 4,402 ప్లాట్ లకు సంబంధించిన పురోగతిని ముఖ్య ఇంజనీర్ ప్రసాద్



లే అవుట్ లలో అబివృద్ధి పనుల వివరాలను పరిశీలిస్తున్న సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్

కమిషనర్ కు వివరించారు.అనంతవరం లే అవుట్ లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,అన్ని లేఅవుట్ల అభివృద్ధి పనులను అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ,లక్ష్యాలను అధిగమించే దిశగా సాగాలని సూచించారు.అనంతవరం లే అవుట్ లో ఎన్టీఆర్ - 12 కు సంబధించి 2, 530 ప్లాట్ల అభివద్ధి జరుగుతుందని,12 కిలోమీటర్ల మేర అంతర్గత గ్రావెల్ రహదారుల పనులు చేశామని ముఖ్య ఇంజనీరు సిహెచ్ ధనుంజయ కమిషనర్ దష్టికి తీసుకెళ్ళారు.

మద్దతు ధర ప్రకటించి పసుపు కొనుగోలు చేయండి

ప్రజాశక్తి-దుగ్గిరాల

రైతులకు మద్దతు ధర ప్రకటించి లాభం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి ప్రసాద్ అన్నారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు సంవత్సరం కాలం పంట నష్టపోతే పంట మార్పిడి చేసే అవకాశం లేదు పసుపు ప్రాధాన్యతను దష్టిలో ఉంచుకొని మద్దతు ధర నివ్వాలి లేని పక్షంలో మద్దతు ధరకు రైతు అమ్ముతున్న ధ రకు మధ్యలో ఉన్న వ్యత్యాసన్ని నష్టపరిహారంగా ఇవ్వాలని కోరారు. తడిసిన రంగు మారిన పసుపు కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు లేదంటే ఈనెల 24వ తేదీన రైతు భరోసా కేంద్రాల వద్ద 29వ తేదీన రాష్ట్రవ్యాప్త రైతాంగాన్ని ప్రజా సంఘాలను సమీకరించి విజయవాడ కేంద్రంగా కలెక్టరేట్ల ముట్టిడి చేపడతామన్నారు. అనంతరం యాడ్ చైర్మన్ షేక్ బాజీ సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావుకు అర్జీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు కొల్లి రంగారెడ్డి రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మినేని వెంకటసుబ్బయ్య రైతు సంఘం నాయకులు జె. సాంబశివరావు, పి.శివాజీ, షేక్ కరీముల్లా, కె. కాశయ్య, చిన్న తిరుపతయ్య, జె. జాన్‌బాబు పాల్గొన్నారు.



యార్డులో అర్జీ ఇస్తున్న రైతు సంఘం నాయకులు

పసుపు పంట బయట అమ్మవద్దు

పసుపు తీసుకురావడం వలన ధరలు పెరిగే అవకాశం ఉందని షేక్ బాజీ అన్నారు శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన సమాచారంలు గత వారం రోజుల్లో పదివేల బస్తాలు విక్రయించటం జరిగిందని తెలిపారు ఈ సంవత్సరం ప్రారంభంలో 5600 నుండి 6450 రూపాయలు ఉన్న ధరలు పది రోజుల్లో 6000 నుండి 6500 వరకు పెరిగాయని ఇంకా పెరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

అందువలన రైతులు పసుపు బయట వ్యాపారస్తులకు విక్రయించవద్దు యార్డు కు తీసుకురావాల్సిందిగా కోరారు .గత సంవత్సరం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎకరానికి 40 వేల రూపాయలు పంట నష్టం కింద రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు.

చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-తెనాలి

రాజధాని ప్రాంతంలో నివేశన స్థలాలకోసం ప్రభుత్వం ఇస్తున్న సెంటు భూమి శవం పూడ్చటానికి కూడా సరిపోదని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా నినాదాలు చేస్తూ శుక్రవారం ర్యాలీగా బయలుదేరిన వైసిపి నాయకులు గాంధీచౌక్‌కు చేరుకుని చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు దేశు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కఠారి హరీష్ తదితరులు పాల్గొన్నారు. **పొన్నూరు రూరల్:** స్థానిక ఐలాండ్ సెంటరులో వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణ,రూరల్ వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్ లో పోలీసులకు టిడి పి కార్యకర్తలకు మధ్య తీవ్రమైన వాగ్వాదం నెలకొంది ఐలాండ్ సెంటర్లో ఉన్న కోర్టు వద్ద ఒక కేసు నిమిత్తం టిడిపి నాయకులు కోర్టు కు హాజరు అవగా పోలీసుల అడ్డుకోవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం నెలకొంది కోర్టుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని టిడిపి కార్యకర్తలు ప్రశ్నించారు.



తెనాలిలో చంద్రబాబు దిస్టిబొమ్మ దహనం చేస్తున్న వైసిపి నాయకులు

సీనియర్ నాయకుడికి డొక్కా పరామర్శ

ప్రజాశక్తి-మంగళగిరి

వైసిపి నాయకులుకట్టేపోగు ఉదయభాస్కరని తన స్వగహములో శుక్రవారంఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న భాస్కర్ ను మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరి రావు,వైసిపి స్టేట్ జనరల్ సెక్రెటరీ అత్తోట జోసెఫ్,స్టేట్ యువజన నాయకులు భూక్య నాయక్,దివ్యాంగుల జిల్లా కార్యదర్శి తాడిబోయిన వెంకటేశ్వరరావు,పరామర్శించి యోగక్షేమాలుఅడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



రెజ్లర్లకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

రెజ్లర్లకు సంఘీభావంగా పెనుమాకలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ తక్షణమే బిజెపి ఎంపిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కె పీరూసాహెబ్, టి.బక్కిరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు వక్ఫ్ కమిటీ కృతజ్ఞతలు

ప్రజాశక్తి-పెదకాకాని



వ ం ం డ ల ం నంబూరులో జిల్లా వక్ఫ్ కమిటీ సభ్యులు సయ్యద్ సుభాని అధ్యక్షతన చిన్న మసీదు జమాతుల వారితో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియ జేశారు. మన రాష్ట్రం నుండి 1813మంది హజ్ యాత్రికులు ఈ సంవత్సరం విజయవాడ నుండి వెళ్లే వారికి 80,000 రూపాయలు అదనంగా భారం పడుతుందని, ఆ భారాన్ని హజ్ యాత్రికుల పై పడకుండా జీవో ఆర్ఎస్ నెంబర్ 114 మైనార్టీ వెల్ఫేర్ బడ్జెట్ ద్వారా 14 కోట్ల 51 లక్షల ఇరవై వేల రూపాయలు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. వ కార్యక్రమంలో ఎండి అలీ, ఎండి బురహన్ ద్దీన్, ఇమామ్ షహబుద్దీన్, ఇర్ షాద్ అలీ, సయ్యద్ రబ్బాని, సయ్యద్ అలి, మహబూబ్ బాషా, సయ్యద్ ఖాశీం, సైదుసన్ పాల్గొన్నారు.



సిఎం ఫొటోలు దగ్ధం చేసిన టిడిపి

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నిరసనలు శుక్రవారం హెూరెత్తాయి. రాజధాని ప్రాంతం లో నివేశన స్థలాలకు ప్రభుత్వం ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి కూడా చాలదంటూ చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై తొలుత వైసిపి నేతలు నిరసన తెలిపి, చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దీనిపై స్పందించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి బోస్ రోడ్డుకు చేరుకున్నారు. సిఎం జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగన్ చిత్రపటాలను దగ్ధం చేశారు. **పొన్నూరు రూరల్:** టిడిపి కార్యాలయం ముందు సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **చేబ్రోలు:** సెంటు స్థలాల పేరుతో వేలాది మంది పేదలను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తూ నట్టేట ముంచుతున్నారని చేబ్రోలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పేదలకు కనీసం మూడు సెంట్లు ఇవ్వాలన్నదే తెలుగుదేశం విధానం. జగన్ కు మాత్రం వందలాది ఎకరాల్లో ప్యాలెస్లు కావాలి, పేదలకు మాత్రం మూడు సెంట్లు స్థలం కూడా ఇంటికి ఇవ్వరా? సెంటు స్థలంలో ఇల్లు ఎలా నిర్మించుకుంటారు, అది కాకుండా హక్కులు లేని సెంటు స్థలాలు ఇచ్చి పేదలను నిట్ట నిలువునా మోసం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వైకాపా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే... ప్రశ్నించినందుకు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.

ప్లస్-2 స్కూల్స్‌లో టీచర్ల భర్తీకి నేడు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుంటూరు

ప్లస్ 2 పాఠశాలల్లో పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు నేడు ఉదయం 10 గంటలకు స్థానిక పాతబస్టాండ్ వద్ద గల పరీక్షా భవన్‌లో నిర్వహిస్తున్న ధృవపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని డిఇఒ పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు 25, ఇంగ్లీషు 25, లెక్కలు 22, ఫిజిక్స్ 24, కెమిస్ట్రీ 24, బోటనీ 18, జువాలజీ 18, సివిక్స్ 6, ఎకనామిక్స్ 6, కామర్స్ 6, పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్లస్-2 పాఠశాలల్లో పోస్టులకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. సంబంధిత సబ్జెక్టులలో డిగ్రీ, బి.ఇ.డిలో మెథడాలజీ, పీజీలో 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. అర్హత కలిగిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు సేవా పుస్తకం తీసుకొని రావాలన్నారు.

సమర్ధవంతంగా సంక్షేమ పథకాల అమలు

కలెక్టరేట్‌లో వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వాలంటర్ల వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు మద్ధాళి గిరిధర్, మహమ్మద్ ముస్తఫా, కిలారి వెంకట రోశయ్య తో కలసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ల వందనం కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారంను వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రికగా వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి సేవాభావంతో వివక్షతకు తావులేకుండా వాలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రోత్సాహంగా వాలంటీర్లకు వందనం ద్వారా చిరు సత్కారాలను అందిస్తున్నారన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం ద్వారా జిల్లాలోని గ్రామ, వార్డు వాలంటీర్లు 35 మందికి సేవా వజ్రా, 134 మందికి సేవా రత్న, 9897 మందికి సేవా మిత్రా పురస్కారాలు అందించటం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని అర్హత ఉన్న ప్రజలకు అందించి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందేలా వాలంటీర్లు మరింత మెరుగ్గా కృషి చేయాలన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు మద్ధాళి గిరిధర్, మహమ్మద్ ముస్తఫా, కిలారి వెంకట రోశయ్య, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర కృష్ణబలిజ, పూసల కార్పోరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ మణికంత, రాష్ట్ర విభిన్నప్రతిభావంతుల సహాయక కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.


వాలంటీర్లను సన్మానిస్తున్న జిల్లాకలెక్టరు, ప్రజా ప్రతినిధులు

వడగాల్పుల్లో ఉపాధి పనులు

కనీస వసతులు కరువు - నాయకులకు తమ ఆవేదన తెలిపిన కూలీలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు, పెదనందిపాడు


రావిపాటివారిపాలెంలో మాట్లాడుతున్న పాశం రామారావు


రేటూరులో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

వడగాల్పుల్లో ఉపాధి ప నులు చేస్తున్నామని, కనీస వసతులుకూడా లేవని ఉపాధి కూలీలు తమను పరామర్శించ డానికి వచ్చిన నాయకులకు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్యలతో జాబ్‌కార్డు కూడా పోయిందని కొంతమంది తెలిపారు. శుక్రవారం ప్రత్తిపాడు మండలం రావిపాటి వారి పాలెంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణ రావు, నాయకులు కె ఆదినారాయణ పని ప్రదేశంలో కూలీల సమస్యలను తెలుసుకున్నారు. పెదనందిపాడు మండలం రేటూరులో వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, నాయకులు జగన్ తదితరులు ఉపాధి ప్రాంతంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులతో కూలీలు మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని, గత ఐదారు వారాలుగా ఉపాధి హామీ పనులు జిల్లాలో చురుగ్గా జరుగుతున్నాయని, వేతనాల చెల్లింపు సకాలంలో జరగటం లేదని కూలీలు తెలియజేశారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌తో ఆధార్ లింకింగ్ జరగకపోవడం తదితర టెక్నికల్ కారణాలతో గతంలో ఉన్న అనేక జాబ్ కార్డులు డిలీట్ అయిపోయాయని చాలా చోట్ల జాబ్ కార్డులు లేవు కనుక పనికి రానివ్వడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారని ఆయన తెలియజేశారు. కొత్త విధానంలో సైట్ సూపర్వైజర్లుగా చాలా చోట్ల కొంతమందిని ప్రకటించినప్పటికీ వారికి ఎలాంటి వేతనాలు ఇవ్వడం లేదని సైట్ సూపర్వైజర్లు ఆవేదన వ్యక్తం చేశారు. చాలా పని ప్రదేశాలలో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లేవని, మంచినీళ్లకు, నీడకు ఏర్పాట్లు కూడా లేవని, వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కొక్క గ్రూపులో 10, 15 మందికి వేతనాలు ఆగిపోతున్నాయని, వేతనాలు 180 నుండి 200 రూపాయలు మాత్రమే వస్తున్నాయని తెలియజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు 22వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న నాయకులు

మాన్యువల్‌గా ప్రమోషన్లు చేపట్టాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల ప్రమోషన్ల ప్రక్రియ ప్లేస్‌తో మాన్యువల్‌గా, కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు. శుక్రవారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమవేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఇఒ2 పోస్టులు, ప్లస్ 2 కోసం పిజిటి పోస్టులు, ఎస్ఎ పోస్టులు వందల సంఖ్యలో ప్రమోన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, కానీ ఉపాధ్యాయులు ఈప్రమోషన్లు తీసుకోవటానికి ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, గతంలో ప్రమోషన్లు ప్లేసుతో సహా కోరుకునే అవకాశం లేకపోవటమే దీనికి కారణమన్నారు. కావున ఈసారైనా ప్రమోషన్లు మాన్యువల్‌గా నిర్వహించాలని కోరారు. మాన్యువల్‌గా ఎక్కువ మంది ఉపాధ్యాయులు ప్రమోషన్లు తీసుకోవ టానికి ఆసక్తి చూపిస్తారన్నారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.గోవిందయ్య, ఎం.గురు బ్రహ్మం, ఎం.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికేల్లో పచ్చిరొట్ట విత్తనాలు


ప్రజాశక్తి-గుంటూరు : .నల్లమోతు శివరామకృష్ణ అధ్యక్షతన, గుంటూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సమావేశములో ఏపి మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం (2022-23) లో 1748 ఎంటిఎస్ శనగలను 504 మంది రైతుల నుండి, మొక్కజొన్న కొనుగోళ్ళకు 3,500 మంది రైతులు నమోదు చేయగా ఇప్పటివరకు 1654 ఎంటిఎస్ కొనుగోలు చేశామన్నారు. రైతులు రిజిస్ట్రేషన్ కొరకు మరో వారం రోజులు పొడిగించాలని సభ్యులు కోరారు. పంట కాలవలు శుభ్రం చేసే పనులలో రూ.5 లక్షల కన్నా తక్కువగా ఉన్న 23 పనులను రైతు సంఘాలకు కేటాయించటానికి చర్యలు తీసుకుంటున్నామని, అలాగే రూ.5 లక్షల కన్నా ఎక్కువగా ఉన్న 59 పనులకు టెండర్లు పిలిచినట్లు నీటిపారుదల శాఖ ఎస్ఈ ఉమామహేశ్వరరావు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పచ్చి రొట్ట విత్తనాలు 1700 క్వింటాళ్ళు ఆర్‌బికెలలో అందుబాటులో ఉంచామని తెలియజేశారు.

సిపిఎం అభిమాని, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి కన్నుమూత

పలువురు నాయకులు నివాళి

నేడు ఫిరంగిపురంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి -ఫిరంగిపురం



సిపిఎం సీనియర్ నాయకులు, ఫిరంగిపురం మాజీ సర్పంచ్ బోడపాటి వెంకటేశ్వరరెడ్డి (96) శు క్రవారం కన్నుమూశారు. ఆయన మృతికి పలువురు నివాలులర్పించారు. అనేక ప్రజాఉద్యమాల్లో పాల్గొన్నారని, సిపిఎం నేత,మాజీ ఎమ్మెల్యే పుతుంబాక వెంకటపతి, మేనమామ రామిరెడ్డి అడుగుజాడల్లో ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని నాయకులు తెలిపారు. ప్రజా సంఘాల్లో రైతు సంఘ జిల్లా కమిటీ సభ్యుడుగా పనిచేశారు . సిపిఎం పార్టీ నాయకుడుగా ఎనలేని చెరగని ముద్ర ఆయన సొంతం చేసుకున్నారు. . ఫిరంగిపురంలో ప్రధానంగా ఎస్టీ కాలనీ ఏర్పాటులో పాత్ర వహించారు. అదేవిధంగా ఫిరంగిపురం సమితి బిల్డింగు నిర్మాణం ఆయన హయాంలోనే జరిగింది. లింగాపురం సమీపంలో ఉన్న కొండవీడు కోట వద్ద గెస్ట్ హౌస్‌కు సంబంధించిన స్థలం తాను స్వయంగా ఇచ్చారు. ఫిరంగిపురం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి కావలసిన స్థలము ఎకరం సేకరించడంలో క్రియాశీలకమైన పాత్ర పోషించారు. సత్తనపల్లి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పుతుంబాక వెంకటపతి ఆధ్వర్యంలో ప్రజల కోసం పనిచేశారు. అంత్య క్రియలు ఫిరంగిపురంలో శనివారం ఉదయం నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

పలువురు నివాలి : బోడపాటి వెంకటేశ్వర రెడ్డి భౌతికకాయానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై రాధాకృష్ణ, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, నాయకులు షేక్ మస్తాన్‌వలి, డాక్టర్ వెంకటరత్నం తదితరుల నివాలులర్పించారు.

సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సంతాపం

సిపియం సీనియర్ నాయకులు బోడపాటి వెంకటేశ్వరరెడ్డి (95) మతికి సిపియం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఈమేరకు పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకటేశ్వరరెడ్డి ఫిరంగిపురం సర్పంచ్‌గా గ్రామ అభివద్ధికి కృషి చేశారని, రైతాంగ సమస్యలపై అనేక ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొన్నారన్నారు. అమరజీవి పుతుంబాక వెంకటపతి స్ఫూర్తితో ఉద్యమంలో కొనసాగారన్నారు. ఆయన మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. వెంకటేశ్వరరెడ్డి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి సంతాపం

సిపిఎం అభిమాని, ఫిరంగిపురం మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన బోడపాటి వెంకటేశ్వర రెడ్డి భౌతికకాయానికి మాజీ ఎంఎల్ఎ పుతుంబాక భారతి ఘన నివాళులర్పించారు. పూలమాల వేసి విప్లవ జోహార్లర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర నేత, మాజీ ఎంఎల్ఎ పుతుంబాక వెంకటపతి సహచరులుగా ఉన్నారు. పార్టీలో నిబద్ధతతో పనిచేశారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుల కొనసాగారని తెలిపారు.